క్లుప్తంగా

భూపట్టాల పంపిణీ



పట్టాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ తవుడు

గజపతినగరం రూరల్: మండలంలోని సీతారామపురం, కాలంరాజుపేట, చిట్టేయవలస, కొత్తబగ్గాం,బంగారంపేట, గుడివాడ,గజపతినగరం రామన్నపేట గ్రామాలకు చెందిన రైతులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ గార తవుడు సోమవారం భూపట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన సాగించారని చెప్పారు. మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బెల్లాన త్రినాథ రావు, తదితరు లు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాల అందజేత



మహిళలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: వెలుగు ద్వారా బ్యాంకు రుణాలు పొంది సమర్థవంతంగా వ్యాపార కార్యక్రమాలు నిర్వహిస్తున్న మండలంలోని ఆరుగురు డ్వాక్రా సంఘాల సభ్యులను ఎంపీపీ చలం నాయుడు అభినందించారు.వెలుగు ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వెలుగు అధికారులతో కలిసి ప్రశంసాపత్రాలు అందజేశారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందని ఎంపీపీ అన్నారు. ఏపీఎం సులోచనాదేవి పాల్గొన్నారు.

అన్నదానం



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

దత్తిరాజేరు: స్థానిక ఉమాభీమలింగేశ్వర స్వామి ఆలయం వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్నసమారాధన నిర్వహించారు.ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి తర్వాత వచ్చే తొలి సోమవారం నాడు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని కమిటీ సభ్యులు తెలిపారు. 3వేల మంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.

కార్మికుల భద్రత బాధ్యత యాజమాన్యానిదే..



మాట్లాడుతున్న జిల్లా పరిశ్రమలశాఖ చీఫ్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు

కొత్తవలస: పరిశ్రమల్లో పని చేసే కార్మికుల భద్రతా బాధ్యత సంబంధిత యాజమాన్యాలదేనని జిల్లా పరిశ్రమల శాఖ చీఫ్ ఇన్ స్పెక్టర్ డి.వి.వి.ఎస్.నారాయణరావు అన్నారు. జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు సందర్భంగా మండలంలోని కంటకా పల్లి గ్రామ సమీపంలోని శారద మెటల్స్,ఎల్లోయిస్ లిమిటెడ్ కర్మాగారంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా మాట్లాడుతూ కార్మికుల భద్రత ఎంతో ముఖ్యమని, వారి భద్రత కావాల్సిన సామగ్రి, సదుపాయాలను అన్ని పరిశ్రమలు కల్పించాల్సిందేనని అన్నారు. విధుల్లోకి వెళ్లే ముందు పూర్తిగా భద్రతా సామగ్రిని ధరించాలని కార్మికులకు సూచించారు. కార్మికులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కర్మాగార వైస్ ప్రెసిడెంట్ దాస్, హెచ్ఆర్ సన్యాసిరావు,ఏజీఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలి

దత్తిరాజేరు: సార్వత్రిక ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలు ఉన్నదీ లేనిది పరిశీలించాలని బీఎల్ఓలకు తహసీల్దార్ సుదర్శన సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో సోమవారం ఆయన సమావేశమయ్యారు. ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలని, అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు. ఉన్నతాధికారులు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసే అవకాశం ఉన్నందున కేంద్రాల్లో సౌకర్యాలు, అక్కడి పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ఈపీఎఫ్ పెన్షనర్ల ధర్నా

చీపురుపల్లిరూరల్(గరివిడి): కేంద్ర ప్రభుత్వం ఈపీఎఫ్ పెన్షన్‌దారులకు రూ.7,500 పెన్షన్‌తో పాటు డీఏ ఇవ్వాలని, పెన్షన్‌దారులకు ఉచిత వైద్యం అందించాలని కోరుతూ ఈపీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో గరివిడి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈపీఎఫ్ పెన్షన్‌దారులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఆసంఘ ప్రతినిధులు ఏ.గౌరినాయుడు,జె.విశ్వనాథరాజు మాట్లాడుతూ నేషనల్ యాజిటేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల వద్ద ఈపీఎఫ్ పెన్షన్‌దారులు ధర్నా చేస్తున్నారని చెప్పారు. అనంతరం డీటీకి వినతిపత్రం అందజేశారు. సంఘ సభ్యులు సత్యం, సలీం, మూర్తి, అప్పలరాజు, సన్యాసినాయుడు పాల్గొన్నారు.

పల్లెల రూపురేఖలు మారాయి



కొత్తవలస: రామలింగాపురం సచివాలయం భవన ప్రారంభోత్సవంలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి, నెక్కల నాయుడుబాబు

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో ఎస్.కోట, గజపతినగరం ఎమ్మెల్యేలు శ్రీనివాసరావు, అప్పలనరసయ్య

కొత్తవలస/లక్కవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల బండిలా పరుగులు తీసిందని, పల్లెల రూపురేఖలు మారాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. లక్కవరపుకోట, కొత్తవలస మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రభుత్వ నూతన భవనాలను రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఎల్.కోటలో గ్రామసచివాలయ భవనం, కొత్తవలస మండలం రామలింగాపురంలో సచివాలయం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం భవనాలను, ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడులో భాగంగా నిర్మించిన అదనపు తరగతి గదిని, వియ్యం పేటలో సచివాలయం, రైతుభరోసా కేంద్రం భవనాలను, కొత్తవలస మేజర్ పంచాయతీలో సచివా లయం-1 భవనాన్ని, దేశపాత్రునిపాలెంలో సచి వాలయం, వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రాల భవనాలను ప్రారం భించారు. రామలింగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి సమప్రా ధాన్యం ఇస్తూ పాలన సాగించారని చెప్పారు. చంద్రబాబునాయుడిలా జగన్ మోహన్ రెడ్డి మాటలు చెప్పే నాయకుడు కాదని, చేతల్లో చూపించే నాయకుడని అన్నారు. నాయుడుబాబు మాట్లాడుతూ జగన న్న పేదల పక్షపాతి అని, ఆయన్ని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కొత్తవలస జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, ఎంపీపీ ఎన్.గోపెమ్మ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, కొత్తవలస, ఎల్.కోట పీఏసీఎస్‌ల అధ్యక్షులు గొరపల్లి శివ, కూరాకుల రమాకుమారి, సర్పంచ్‌లు నెక్కల గౌరినాయుడు, విరోతి కొండలరావు, నాయకులు మేలాస్త్రి అప్పారావు, కూరాకుల సూర్యారావు పాల్గొన్నారు.

సేవలు చేరువ

గజపతినగరం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి నెలకొల్పిన గ్రామ సచివాలయవ్యవస్థ, వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుతో ప్రజలకు సేవలు చేరువయ్యాయని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. పురిటిపెంట గ్రామంలో రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం భవనాన్ని, రూ.49 లక్షలతో జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం, రూ.17లక్షలతో నిర్మించిన హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలన్నీ గ్రామాల్లోనే అందుతున్నాయని, రైతులకు విత్తనాలు,ఎరువులు రైతుభరోసా కేంద్రాల్లో లభిస్తున్నాయని, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ఊరులోనే ప్రజలకు వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన బొత్స సాయిగురునాయుడు, జెడ్పీటీసీ గార తవుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు, పురిటిపెంట సర్పంచ్ శొంఠ్యాన విజయలక్ష్మి, పురిటిపెంట -1,2 ఎంపీటీసీలు మండల సూర్యకళ, రేగలత, నాయకులు మండల సురేష్,కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథరావు, రేగ సురేష్, కె.సుబ్రహ్మణ్యం, కె.పైడిపునాయుడు, కె.రామునాయుడు, తహసీల్దార్ పి.రమేష్, ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఏఓ ధనలక్ష్మి,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నానిబాబు,మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు సాయికృష్ణారెడ్డి, అనూజ్ రాయ్ పాల్గొన్నారు.



గజపతినగరం: పురిటిపెంటలో రక్షితమంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



గజపతినగరం రూరల్: లోగిశలో హెల్త్ వెల్‌నెస్ కేంద్ర భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు

గజపతినగరం రూరల్: వైద్యరంగంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలం లోని కొణిశ, లోగిశ గ్రామాల్లో హెల్త్ వెల్‌నెస్ కేంద్రాల నూతన భవనాలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు అన్ని సేవలూ గ్రామాల్లో ఇంటి ముంగిటకే అందుతున్నాయని, ఈ ఘనత సీఎం జగన్‌దేనని అన్నారు. జెడ్పీటీసీ గార తవుడు, స్థానిక నాయకులు శీరంరెడ్డి కుమార్, మాజీ సర్పంచ్ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూడి వెంకటరావు,, ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుల్లో ఒకరైన బొత్స సాయి గురునాయుడు, నాయకులు బెల్లాన త్రినాథరావు మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు సామంతుల పైడిరాజు, మాజీ జెడ్పీటీసీ మక్కువ శ్రీధర్, ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్, పీఆర్ డీఈ ప్రసాద్, ఏపీఓ రామారావు, ఏపీఎం శ్రీనివాసరావు, వైద్యులు సాయికృష్ణ పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు



చీపురుపల్లి: క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ వెంకటనరసమ్మ



మెరకముడిదాం: క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీడీఓ పావని



చీపురుపల్లిరూరల్(గరివిడి): సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ మీసాల విజయలక్ష్మి

చీపురుపల్లి: వేసవి నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి బోర్లు, బావులు, వాటర్ ట్యాంకుల మరమ్మతులు, వాటర్ ట్యాంక్‌లు పరిశుభ్రం చేసేందుకు నిర్వహించే సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్‌ను సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ వాహనం ప్రతీ గ్రామానికి వెళుతుందన్నారు. ఈ వాహనం వచ్చినప్పుడు ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు దగ్గరుండి బోర్లకు సంబంధించిన సమస్యలు వారికి తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమాన్ని మండల అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎంపీడీఓ డి.శ్వేత, ఏఓ ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

మెరకముడిదాంలో...

మెరకముడిదాం: తాగునీటి బోర్ల మరమ్మతులకు సంబంధించిన సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్‌ను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.పావని సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో మండలంలో అన్ని గ్రామా ల్లో తాగునీటి బోర్లకు మరమ్మతులు చేయించనున్నామని చెప్పారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయకులు తాడ్డి వేణు గోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, బూర్లె నరేష్‌కుమార్, పప్పల కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని ఎంపీపీ మీసాల విజయలక్ష్మి అన్నారు. గరివిడి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, కోనూరు పీఏసీఎస్ అధ్యక్షుడు ఎలకల అప్పలనాయుడు, ఎంపీటీసీ యల్లంటి పోలీస్‌నాయుడు, ఏపీఎం ఎల్.పద్మ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజం

- ఈ సారి ఆరు గ్యారెంటీలతో మోసపూరిత ప్రచారం
- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

చీపురుపల్లి: ఎన్నికలు వచ్చిన ప్రతీసారి ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమని, ఈ సారి ఆరు గ్యారెంటీల పేరుతో మరో మోసానికి తెర తీశారని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లా రీజినల్ డిప్యూటీ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పర్ల గ్రామంలో సోమవారం రాత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీను కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడని గుర్తుచేశారు. తాజాగా ఎన్నికలు సమీపించడంతో మళ్లీ ఆరు గ్యారెంటీలు పేరుతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నాడని, ప్రజలు నమ్మవద్దని కోరారు. రాష్ట్రంలో ప్రజలకు మంచి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై ప్రతిపక్షాలన్నీ ఏకమై యుద్ధానికి వస్తున్నారన్నారు. కురుక్షేత్రంలో అర్జునుడిలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నారని, అంతా ఏకమై ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. వలంటీర్, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. 2019 ఎన్నికల ముందు మేనిఫేస్టో ద్వారా ఇచ్చిన హామీలన్నీ శతశాతం అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ డిప్యూటీ రీజనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, వేదికపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, తదితరులు

- బూత్ కమిటీల సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన

చీపురుపల్లిరూరల్(గరివిడి): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు, కమిటీ సభ్యులు, కార్యకర్తలు సమన్వయంతో సైనికు ల్లా పనిచేయాలని ఆపార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ డిప్యూటీ కో-ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. గరివిడి వైఎస్సార్‌సీపీ కార్యా లయంలో చీపురుపల్లి మండల బూత్ కమిటీ కన్వీనర్లు, సభ్యులతో సోమవారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని, మరోసారి వైఎస్సార్‌సీపీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. బూత్ కమిటీ సభ్యులు తమ పరిధిలోని ఓటర్లు స్థానికంగా ఉన్నారా, లేదా దూరప్రాంతాల్లో ఉన్నారా అనేది చూసుకోవాలని చెప్పారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిం చాలని సూచించారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్నికలకు అంతా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు వివరించా లని, పేద,బడుగు, బలహీన వర్గాలకు సీఎం జగన్ ఎంతో మేలు చేశారని, ఇవన్నీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని చెప్పారు. ధీర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొత్స సందీప్‌బాబు, వైఎస్సార్‌సీపీ చీపురుపల్లి మండల అధ్యక్షుడు ఇప్పిలి అనంతం, పార్టీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసుల నాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాల నాయుడు, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దన్, ఎంపీటీసీలు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

'మేము సిద్ధం.. మాబూత్ సిద్ధం'



తెట్టంగిలో బూత్ కమిటీ సభ్యులకు సిద్ధం కిట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు

గుర్ల: మండలంలోని తెట్టంగి, లవిడాం, చోడవరం, కొండగండ్రేడు గ్రామాల్లో 'మేము సిద్ధం ..మా బూత్ సిద్ధం' కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు,అభివృద్ధి పనులను ఇంటింటా వివరించాలని బూత్ కమిటీ సభ్యులు, గృహసారథులు వలంటీర్లకు జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు కె.వి.సూర్యనారాయణరాజు సూచించారు. అనంతరం వారికి సిద్ధం కిట్లను అందజేశారు. జేసీఎస్ కన్వీనర్లు బెల్లాన బంగారునాయుడు, కెంగువ మధుసూదనరావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య రాకూడదు



మాట్లాడుతున్న ఎంపీపీ చల్లంనాయుడు

బొండపల్లి: వేసవి నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చల్లా చల్లంనాయుడు అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో పలు అంశాలపై సోమవారం సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి, ఆయా గ్రామాల్లో బోర్లను బాగు చేయించాలని, నీటి సమస్య ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఇంటింటికీ సంక్షేమం



పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ఓ కుటుంబ సభ్యులకు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: రాష్ట్రంలో ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల నాయ కులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. మండ లంలోని గొల్లలపాలెం గ్రామంలో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి అయిదేళ్లలో పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించి, బుక్‌లెట్‌లు అందజేశారు. పథకాల కోసం ఎవరికైనా లంచం ఇచ్చారా అని ప్రజలను ప్రశ్నించగా... తామెవరికీ రూపాయి కూడా లంచం ఇవ్వలేదని ప్రజలు బదులిచ్చారు. మళ్లీ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సంక్షేమ పరిపాలన కొనసాగుతుందని, చంద్రబాబునాయుడు సీఎం అయితే పేదలకు కష్టాలు తప్పవన్నారు. ప్రతీ ఇంటికి మేలు జరిగిందంటేనే ఓటు వేసి మద్దతు ఇవ్వాలని బహిరంగంగా అడిగిన ఏకై క సీఎం జగన్ మాత్రమేనన్నారు. మూడు సార్లు సీఎంగా చేసిన చంద్రబాబునాయుడు ఎందుకు ఆమాట అనలేకపోతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని, టీడీపీ మాయ మాటలను నమ్మవద్దని సూచించారు. జి.ములగాం సర్పంచ్ కరిమజ్జి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొర్లె శ్రీరాములు, గొర్లె రమణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం



బొండపల్లి: సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీటీసీ వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు



గుర్ల: తెట్టంగి శ్మశాన వాటికలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు స్వామినాయుడు, నాయకులు

బొండపల్లి: మండలంలోని దేవుపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.12లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఎంపీటీసీ రాపాక వెంకటలక్ష్మి సోమవారం ప్రారం భించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి సీఎం జగన్ పాలన సాగించారని అన్నారు. స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తెట్టంగిలో..

గుర్ల: మండలంలోని తెట్టంగి శ్మశాన వాటికలో రూ.3 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు సోమవారం ప్రారంభించారు. శ్మశాన వాటికలో బోరు, స్నానానికి కుళాయిలు ఏర్పాటు చేశారు. నాయకులు జమ్ము లచ్చన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేద్దాం



ఊటపల్లిలో బూత్‌కమిటీ సభ్యులు, గృహ సారథులకు సిద్ధం కిట్లు అందజేస్తున్న నాయకులు

మెరకముడిదాం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా అంతా సమన్వయంతో పనిచేద్దామని బూత్‌కమిటీ సభ్యులు, గృహ సారథులు, కార్యకర్తలకు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సూచించారు. మండలంలోని ఉత్తరావల్లి, ఊటపల్లి, గాదెలమర్రివలస, మెరకముడిదాం, బుధరాయవలస, కొర్లాం గ్రామాల్లో సోమవారం 'మేము సిద్ధం..మాబూత్ సిద్ధం' కార్యక్రమం నిర్వహించారు. బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలకు మండల నాయకులు ఎస్.వి.రమణరాజు, తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్ పలుసూచనలు చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించాలని చెప్పారు. వైస్ ఎంపీపీ టి.హరిబాబు, ఊటపల్లి సర్పంచ్ సంగంరెడ్డి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో మహిళలది కీలక ప్రాత



గంట్యాడ: ఎంపీపీ హైమావతిని సన్మానిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



కొత్తవలస: ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, ఐసీడీఎస్ సిబ్బంది



గుర్ల: గుర్ల,గరవిడి ఎంపీపీలు ప్రమీల, విజయలక్ష్మిని సన్మానిస్తున్న ఐసీడీఎస్ అధికారులు



మెరకముడిదాం: మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీఓ రాజేశ్వరి

సమాజాభివృద్ధిలో మహిళలది కీలకపాత్ర అని గంట్యాడ, గుర్ల, గరివిడి, కొత్తవలస ఎంపీపీలు పీరుబండి హైమావతి, పొట్నూరు ప్రమీల, మీసాల విజయలక్ష్మి, కొత్తవలస జెడ్పీటీసీ, నెక్కల శ్రీదేవి, ఐసీడీఎస్ అధికారులు అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గంట్యాడ, కొత్తవలస, గుర్ల, మెరకముడిదాం మండల కేంద్రాల్లో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం, పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వ హించారు. ఈసందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్నిరంగాల్లో పెద్దపీట వేశారన్నారు.మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో నాణ్యమైన పౌష్టికాహారం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తోందని తెలిపారు. మహిళా ప్రజాప్రతినిధులను ఐసీడీఎస్ సిబ్బంది సన్మానించారు. అనంతరం అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

– గంట్యాడ/ కొత్తవలస/ గుర్ల/ మెరకముడిదాం